Estd. 1930. Reg. N. M. 3152.

# జమీన్ రైతు

సంపుటి — 19
సంచిక — 49
★
3—12—48
శుక్రవారం

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

* సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు * నెల్లూరు * విడిప్రతిక 0-2-0 *

# ఈ కంట్రోళ్ళవల్ల ఎవరికి లాభం?

## 'రైతుమంచికి. రైతుసుఖానికి కంట్రోళ్ళు పెట్టమనండి. బస్తీప్రజల క్షేమంకొరకు చేస్తే ఒప్పుకోము'

'బస్తీలలోని పారిశ్రామిక — వ్యాపార — అధికార వర్గాలకు లంచాలు — బ్లాక్ మార్కెట్టుధరలివ్వాల. మనం కష్టపడి పండించే ధాన్యానికిమాత్రం తగినంతధర అడక్కూడదా?'

### మాచవరం సభలో ఆచార్య రంగా ఉద్ఘోష

గుంటూరుజిల్లా మాచవరంగ్రామంలో రాష్ట్ర ధాన్యం ఉత్పత్తిదారుల మహాసభ నవంబరు 21 తేదీ జరిగింది. యీ మాచవరం గ్రామం శ్రీ భారతీరంగా గారి పుట్టిల్లు. అంటే ఆంధ్రదేశ రైతు ఉద్యమానికి పునాది అన్నమాట. యీ పునాదిపైననే రైతుబాంధవుడు రంగాజీ అఖిలభారత రైతుఉద్యమాన్ని పెంచారు. యిట్టిగ్రామంలో రాష్ట్రసభ జరగడం అదృష్టం.

20 తేది వుదయంనుండే వివిధజిల్లాలనుండి డెలిగేట్లు మాచవరం చేరుకున్నారు. తే 21 ది వుదయంనుండి వర్షాధినేత మబ్బుల క్రిమ్మింది. ఆ నిముషంలో కుంభవర్షం కురిసేటట్లు మెరపులు మెరపించారు. ప్రజలు మాడబోదుమా 20 వేలకుపైగా రావటం. అందులో చిన్నగ్రామం. మూడు రోజులు వర్షం పడివుండుటవల్ల నదేమి జరుగుతుందోనని భయపడినాము. ఏమూలచూచినా - ఏ బజారులో చూచినా - రైతులు, ఆటూ యిటూ వర్లా గుంపులు ప్రజలు తండోపతండాలుగా చేరారు.

వుదయం 8 గంటలకు సభాధ్యక్షులు శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు - ప్రారంభకులు రంగాగారు వచ్చారు. వేలకొలదిప్రజలు ధ్యాండువాయిద్యాలతో

## రైతులం, కూలీలం ఒక్కటిగా వుండి వృద్ధిపొందుదాం

యెదురేగి స్వాగతమిచ్చారు. తత్పూర్వంతరం రంగాజీ - బలరామకృష్ణయ్యగారలు శ్రీ భారతీదేవి పుట్టింటికి, అనగా రంగాజీ మామగారియింటికి వెళ్లారు. రంగాజీఅత్తగారు - దానమ్మగారు తమ అల్లుడు - దాన తమయింటి రెన్నోసంవత్సరాలకొచ్చారని - అందులో ఎన్నియెండ్లకిరిందటనో కొత్తగుర్తులిచ్చి అల్లుడిని సత్కరించటం జరిగిందని — ఆనాడు గాంధీగుర్తులతో అటు అల్లుడైన రంగాజీని - యిటు సభాధ్యక్షుని సత్కరించిరి.

తర్వాత బాపూజీ - జవహరు శిలావిగ్రహం ప్రతిష్ఠ రంగాజీ — ఓబుల్‌రెడ్డిగార్లచే చేయబడినది. పతాకోత్సవము రైతుకాంగ్రెసు కార్యదర్శి చేగిరెడ్డి బాలిరెడ్డిగారిచే జరుపబడినది.

మధ్యాహ్నం శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారి అధ్వర్యాన డెలిగేట్లసమావేశం జరిగింది. అన్ని జిల్లాలనుండి 600 మంది ప్రతినిధులువచ్చిరి. కంట్రోళ్ళ సడలన - ధాన్యంధర నిర్ణయము - వ్యవసాయకూలీ జీవనవేతనము - జమీందారీ రద్దుబిల్లు లోపాల సవరణ - ఇనాంరద్దుశాసనము - బలాత్కారముల మరమ్మతు - అటవీసంరక్షణ శాసనము మొదలగువాటిపై తీవ్రచర్చల తరువాత అంగీకరించబడినవి—

### రంగాగారి వుపన్యాసం

"కంట్రోళ్ళు తిరిగి మనదేశంలో అమలుపెట్ట బడుతున్నవి. కర్మాగారాల్లో పనిచేస్తూవున్న కార్మికులు, పట్టణములలో నివసిస్తున్న యేకొద్దిమందియో తప్ప మిగతా అశేష గ్రామీణప్రజలు కంట్రోళ్ళంటే తీవ్రఅసంతృప్తిని ప్రదర్శిస్తున్నారు. కంట్రోళ్ళవలన యింతవరకు అతితక్కువధరలకు ఆహారధాన్యాలు పొందగోరే పెద్దపెద్ద బస్తీవాళ్లు కంట్రోళ్ళు అమలులోయున్నకాలములో లంచాలు తినమరిగిన ఉద్యోగులు రైసెన్సుదారులు వర్తకుల్తో దొంగవ్యాపారాలుచేసి అధికలాభాలు పొందమరిగిన వ్యాపారస్తులు యీ అందరు తమ లాభముల కొరకు ఏకమై కంట్రోళ్ళను పెట్టమని ప్రభుత్వమును ఒత్తిడిచేస్తున్నారు. పెట్టుబడిదారులు, పారిశ్రామికులు నాయకత్వం వహించారు. అతివృష్టి అనావృష్టిలకులోనై పాము తేలు దొంగలు, మండ్రగబ్బలు, బాధలకు లెక్కచేయక కష్టించుచున్నజనాలు బాధపడటం. అలాపడి పండించే మనకేమి. ఎలుకలు, మురుగులు, పరదలు పీటవల్లపోను మిగిలినధాన్యంలో రైతులు చివరకు మిగిలేదేమీలేదు... బూతులు, లంచగొండులు కాదు. ... రైతురక్షణకు మనం కృషిచేస్తున్నాం. అందుకు రైతుఉద్యమం పెరగాలి. సంఘాలంటూ వుండాలి. స్వరాజ్యమే మొదవచ్చింది. తరగటానికి వాకేమో ఓపికలేదు. స్వరాజ్యంకొరకు పట్టాభి, ప్రకాశం, కొండా వెంకటప్పయ్యగారు ఆహర్నిశం పనిచేస్తున్నారు. నామీద పెద్దబాధ్యతయున్నది. ఈ రైతుఉద్యమం నేనుపుట్టకముందే పుట్టియుండవలసింది. పుట్టియుంటే యీనాడు మనం దిక్కుమాలినవాళ్ళంగా వుండము. అప్పుడు రాజ్యాంగం గ్రామాలమీద పంచాయతీరాజ్యంగా తయారు అవడానికి అవకాశంవు వేది. నేను యివన్నిచెప్పి సంఘాలద్వారా మీవరకేమి పక్క జరుపుకోవాల



21-11-48 తేది మాచవరంలో జరిగిన ఆంధ్రరాష్ట్ర ధాన్యం వుత్పత్తిదార్ల ద్వితీయ మహాసభకధ్యక్షత వహించిన బొడ్డవాజ్మయబ్రహ్మ శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య

అన్నందుకు యిప్పిన్ని బూటకపంహాలవి అంటున్నారు. అవి బూటకాలుకావని, వరియైనవని రుజువుచేశ్శాద్యత మీమీదవున్నది. స్వరాజ్య సంపాదనకు గాంధి నెహ్రూలలాంటి యిన్నారు వుండబట్టే మనకు స్వరాజ్యంవచ్చింది. అట్లాగే రైతుసేవకు మేమున్నాము. ప్రకాశం వంటివాళ్ళు మనకు కావాలి. యీదేశానికి ప్రాణం పోసి పోషించే మహానాయకుడు పటేల్ మనరైతుబిడ్డ. కావున అందరు రైతుసేవ దేశసేవ చేయవలసిందిగా కోరుచున్నాను. కాని మనలోకొంతమంది కమ్యూనిస్టుల దుష్ప్రచారానికి గురిఅవుతున్నారు. వారి దౌర్జన్యవిధానాలను యెదుర్కొనుటకు కాంగ్రెస్ సేవాదళములు యెంతేనియుపకరము. సేవాదళములకు ప్రాతినిధిక యువజన కాంగ్రెస్. ఎక్కడ రైతుకు సహాయంకావాలో అట్టి సహాయంకొరకు సంఘంద్వారా సిద్ధంగావుండాలి. రైతాంగం పురోభివృద్ధి పొందవలెనంటే వారి ప్రస్తుత ఆర్థికవిధానంలో సంపూర్ణమైన మార్పులు రావాలి. అట్టి మార్పు సర్వీసు జాతీయప్రణాళికద్వారా జరగాలి. మీవనులన్నీ పార్యమైనంతవరకు సహకారసంఘాలద్వారానే జరగాలి. ఆర్థికమాంద్యమునుండి రైతాంగమునకు రక్షణయిచ్చుటకు ప్రభుత్వము ధాన్యపు కనీసధరలను నిర్ణయించాలి. వ్యవసాయకూలీలకు నిరుద్యోగ ఆరోగ్య ముసలితనపుభీమాలు నేర్పాటుచేయాలి. రైతులుయిచ్చవలసిన పన్నులను నిర్ణయించుటకు నిష్పాక్షికమైన సంఘముల నిర్మాణము జరగాలి. ధాన్యంధరలు నిర్ణయించుటకు ధాన్యోత్పత్తిదారుల నిర్ణయకమిటీలుగూడా యేర్పాటుకావాలి. యేవిధంగా బస్తీప్రజలకు సౌకర్యాలున్నవో. వాళ్లు తయారుచేసేవస్తువులకు యెలా ధరలున్నవో. రైతులుకు వుత్పత్తిచేసే ధాన్యాలకు కూడా ధర నిర్ణయముకావాలి. యేమీచేతగాని రాబిన్సలాంటివాళ్లు బస్తీకిపోతే నెం॥ 1 కి కనీసం ఆదాయం రు 600 లు వస్తుంది. కష్టపడి పండించే రైతుకు యెందుకుఅంత ఆదాయం రాకూడదు? అందుకే బస్తీప్రజలకు గ్రామప్రజలకు భేదం లేకుండా వుండరాదంటున్నాము. ఇదిగాంధీ

★ కొరవ 12 వ పేజీలో—

1949 జమీన్‌రైతు ★ పంచాంగం క్యాలెండరు ఒకటి పావలా ★ వ్యాపారులకు భలే కమీషన్ 1949

